**నీలగిరి ఎక్స్‌ప్రెస్** — తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 201 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 31-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

పాచిపట్టునంట వాడకున్నను నీరు,
తుప్పుపట్టు - వాడనప్పుడినుము
తోటివారితోడ మాటలు లేకున్న
మమతలెల్ల చెడును మహిన నిజము

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సీఎం పర్యటన





**నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి**

**హైదరాబాద్ అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు వేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక -మిగతా 2 లో



## చైనాపై టారిఫ్‌లను తగ్గిస్తున్నా :

- దక్షిణ కొరియా వేదికగా చైనా, అమెరికా నేతల భేటీ
- జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగింది..
- 10శాతం టారిఫ్‌లను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన

**న్యూఢిల్లీ,** అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు -మిగతా 2 లో



## నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

- అజారుద్దీన్ కోసం ప్రత్యేకం
- రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

**హైదరాబాద్‌అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల -మిగతా 2 లో



## సుప్రీంకోర్టు 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్..

**నవంబర్ 24న బాధ్యతల స్వీకరణ..!**

**న్యూఢిల్లీ,** జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా నియామకమయ్యారు. ఇటీవల సీజేఐ బీఆర్ గవాయ్ ఆయన పేరును కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో.. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆయన నవంబర్ 24న సీజేఐగా బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుత సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా బాధ్యతలు తీసుకోనున్నారు. ఆయన 2027 ఫిబ్రవరి 7వ తేదీ వరకు జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా కొనసాగుతారు. దాదాపు ఆయన 15 నెలలు పదవిలో ఉంటారు. -మిగతా 2 లో



## మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి

- జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య
- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే
- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను -మిగతా 2 లో

## చాబహార్ పోర్టు విషయంలో భారత్‌కు ఊరట

- అమెరికా ఆంక్షల నుంచి మినహాయింపు

**న్యూఢిల్లీ,** ఇరాన్‌లోని చాబహార్ పోర్టు విషయంలో భారత్‌కు ఊరట లభించింది. వచ్చే ఏడాది ప్రారంభం వరకు అమెరికా ఆంక్షల నుంచి దీనికి మినహాయింపు దొరికింది. అమెరికా గతంలో ఇచ్చిన మినహాయింపునకు నేటితో గడువు ముగిసిన నేపథ్యంలో మళ్లీ ఈ గడువు పొడిగింపు వచ్చింది. దీంతో చాబహార్ పోర్ట్‌లోని షహీద్ బెహెస్తీ టెర్మినల్ అభివృద్ధి, నిర్వహణకు భారత్‌కు వీలు కలిగింది. చాబహార్ పోర్టుపై ఆరు నెలల పాటు ఈ ఆంక్షల మినహాయింపు ఉందని భారత ప్రభుత్వం ధ్రువీకరించింది. మధ్య ఆసియా దేశాలతో భారత్ వాణిజ్యం నెరపడానికి చాబహార్ పోర్టు ప్రధాన మార్గంగా ఉంది. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో భారత్‌దే కీలక పాత్ర. ఇప్పటికే న్యూదిల్లీ ఈ ప్రాజెక్టులో భారీగా పెట్టుబడులు పెట్టింది. కజఖిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, -మిగతా 2 లో



## జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఉధృతం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ ప్రచారం

2 లో



## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

- తను పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం

**హైదరాబాద్ అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి -మిగతా 2 లో



# అజారుద్దీన్ పై ఎందుకీ అక్కసు

## బీజేపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజారుద్దీన్ అన్న భట్టి
- బీజేపీ విమర్శలను కొట్టి పారేసిన పీసీసీ చీఫ్

**హైదరాబాద్ అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ -మిగతా 2 లో





## ట్రంప్‌కి ఎదురుపడే ధైర్యం ప్రధానికి లేదు

**బీహార్ ఎన్నికల ప్రచారం లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

**నలంద/బీహార్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎదురుపడే ధైర్యం ప్రధాని మోడీకి లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన నలందలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన వల్లే భారత్-పాకిస్తాన్‌ల మధ్య వివాదం ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చాలాసార్లు చెప్పుకున్నా.. ప్రధాని మోడీకి ఆయనకు ఎదురుపడే ధైర్యం లేదని అన్నారు. బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, అధ్వాన్నమైన ఆరోగ్య సదుపాయాలకు పర్యాయపదంగా మారిందని అన్నారు.



## తుఫాను నష్టం రూ.5,265 కోట్లు

- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
- ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం
- సకాలంలో విద్యుత్ పునరుద్ధరించాం
- అధికారులు సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్పు
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం -మిగతా 2 లో

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

(మొదటి తరువాయి)

వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని



అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.
అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷–లో, అవుట్ ఎ÷–లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి

## మంత్రివర్గ విస్తరణను
# వెంటనే ఆపాలి

(మొదటి తరువాయి)

ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ధి కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికులను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.

# తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

(మొదటి తరువాయి)

గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం, రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..' చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్ద బోతున్నాం. చౌటుప్పల్ చెరువుకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరద నీటిని డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందని తెలిపారు. ÷ార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళు,, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాను. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా. నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు అంటూ కామెంట్స్ చేశారు.

## చాబహార్ పోర్టు విషయంలో భారత్‌కు ఊరట

(మొదటి తరువాయి)

ఉజ్బెకిస్థాన్ వంటి దేశాలకు భారత్ ఇక్కడినుంచి సరకు రవాణా చేయవచ్చు. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్థాన్‌కు భారత్ అందించే ఆహార ధాన్యాలను కూడా ఈ మార్గంలోనే పంపిస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ ఓడరేవులో 10ఏళ్ల పాటు టెర్మినల్ నిర్వహణ కోసం గత ఏడాది భారత్–ఇరాన్ (ఎనిటతిజీ–ఎసజీని)ల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం తర్వాత భారత్‌కు అమెరికా హెచ్చరికలు చేసింది. ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటి అమలు కొనసాగుతూనే ఉంటుంది. ఏ సంస్థ అయినా, దేశమైనా టెహ్రాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపితే.. వారు కూడా వాటి పరిధిలోకి వస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించింది. ఆ ఒప్పందాన్ని సంకుచిత దృష్టితో చూడకూడదని అప్పట్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కౌంటర్ ఇచ్చారు.

# అజారుద్దీన్ పై ఎందుకీ అక్కసు

(మొదటి తరువాయి)

రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దిన్‌ను కేబినేట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

# తుఫాను నష్టం రూ.5,265 కోట్లు

(మొదటి తరువాయి)

చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. . ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు. పంట నష్టంపై నివేదిక అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు కోరారు.

## నేడు తెలంగాణ
# కేబినేట్ విస్తరణ

(మొదటి తరువాయి)

సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

## చైనాపై టారిఫ్‌లను తగ్గిస్తున్నా :

(మొదటి తరువాయి)

వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు.
ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

## సుప్రీంకోర్టు 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్..

(మొదటి తరువాయి)

మధ్యతరగతి కుటుంబం నుంచి..
జస్టిస్ సూర్యకాంత్ ఫిబ్రవరి 10, 1962న హిసార్ జిల్లా పెట్వర్ గ్రామంలో జన్మించారు. ఆయనది మధ్యతరగతి కుటుంబం. ఆయన తండ్రి సంస్కృత ఉపాధ్యాయుడిగా పని చేశాను. తల్లి గృహిణి. 1981లో హిసార్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాల నుంచి బ్యాచిలర్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. ఆ తర్వాత 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ పూర్తి చేశారు. ఈ సమయంలో న్యాయ విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకున్నారు. అదే సంవత్సరం హిసార్‌లోని జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. చండీగఢ్‌లోని పంజాబ్, హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. పలు కీలకమైన కేసుల్లోనూ వాదనలు వినిపించారు. న్యాయపరమైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. జూలై 7, 2000న హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. ఈ బాధ్యతలు చేపట్టిన అతి పిన్న వయస్కుడిగా నిలిచారు. ఆ తర్వాతి సంవత్సరం ఆయన సీనియర్ అడ్వకేట్‌గా పదోన్నతి పొందారు. జనవరి 9, 2004న, ఆయన పంజాబ్–హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించారు. 2011లో కురుక్షేత్ర యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా పొందారు. అక్టోబర్ 5, 2018న, ఆయన హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకమయ్యారు. 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందగా.. 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్‌గా పని చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఉధృతం

కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ ప్రచారం

హైదరాబాద్,



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రులు ప్రచారం చేపట్టారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణనగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఓ హోటల్‌లో దోసెలు వేసి సందడి చేశారు. ఇకపోతే బిఆర్ఎస్ కూడా ప్రచారం ఉధృతం చేసింది. మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి.. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని బోరబండ డివిజన్ ఇంచార్జ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్‌లో మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## 2025 అక్టోబర్ 31, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
ఏకాదశి: అక్టోబర్ 30 రా. 1:21 అక్టోబర్ 31 రా. 2:14 వరకు
ద్వాదశి: అక్టోబర్ 31 రా. 2:14 నవంబర్ 1 రా. 3:03 వరకు
నక్షత్రం
పూర్వభాద్ర: అక్టోబర్ 30 రా. 9:46 అక్టోబర్ 31 రా. 10:23 వరకు
ఉత్తరభాద్ర: అక్టోబర్ 31 రా. 10:23 నవంబర్ 1 రా. 11:00 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:51 - 5:35
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:36 - 12:20
అమృతకాలం: ఉదయం 8:18 - 10:00
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:45 - 12:13
యమగండం: సాయంత్రం 3:06 - 4:34
గుళికా: ఉదయం 7:47 - 9:15
దుర్ముహూర్తం: ఉదయం 8:13 - 9:02, మధ్యాహ్నం 12:20 - 1:08
వర్జ్యం: రాత్రి 9:10- 10:45

## కిషోర్ కమ్యూనికేష మీసేవ సెంటర్ లైసెన్స్ రద్దు



**ఆమనగల్లు, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు పట్టణంలో నిర్వహణలో ఉన్న కిషోర్ కమ్యూనికేషన్ మీసేవ సెంటర్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేసినట్లు తహసీల్దార్ మహమ్మద్ ఫహీం ఖాద్రి గురువారం వెల్లడించారు. మీసేవ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 27వ తేదీ నుంచి లైసెన్స్ రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆ సెంటర్‌లో ఎలాంటి సేవలు పొందేందుకు వెళ్లకూడదని, ఇకపై అక్కడ ఎటువంటి అధికారిక కార్యకలాపాలు జరగవని స్పష్టం చేశారు. మీసేవ సేవల కోసం ఇతర అధికారికంగా గుర్తింపు పొందిన కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు.

## చిలకానగర్ చౌరస్తాలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ జామ్

-ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అధికారిని నియమించాలని డిమాండ్



**బోడుప్పల్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతీ ఉదయం లేవగానే జీవితం సమయపాలనతో ప్రారంభమవుతుంది. కానీ చిలకానగర్ చౌరస్తాలో మాత్రం ఆ సమయపాలన రహదారులపై చిక్కుకుపోతోంది. ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు స్కూల్, కాలేజీ విద్యార్థులు, ఉద్యోగులు ఒకేసారి రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ తీవ్రంగా కిక్కిరిసిపోతోంది. పరిసర ప్రాంతాల్లో అనేక పరిశ్రమలు ఉండటంతో కార్మికులు కూడా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారు. ఫలితంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో చిలకానగర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్ అనివార్యమవుతోంది. వాహనదారులు గంటల తరబడి ఇరుక్కుపోవడంతో విద్యార్థులు తరగతులకు, ఉద్యోగులు ఆఫీసులకు ఆలస్యంగా చేరుతున్నారు. ప్రజల సహనం సరిహద్దులకు చేరుతోంది. “రద్దీ సమయాల్లో కనీసం ఒక ట్రాఫిక్ అధికారి నియమిస్తే సమస్యకు ఉపశమనం లభిస్తుంది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు సమయానికి తమ గమ్యస్థలాలకు చేరే అవకాశం ఉంటుంది” అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పౌరుల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ ట్రాఫిక్ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం పై హర్షం వ్యక్తం చేసిన బాబా



**ఆమనగల్లు, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించడం హర్షణీయమని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గంలో ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నేత మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కేటాయించడం మైనారిటీ వర్గానికి గౌరవాన్ని, యువతలో విశ్వాసాన్ని కలిగించేదిగా ఉందని పేర్కొన్నారు. ఈనెల 31న అజారుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పార్టీ బలోపేతానికి కీలకంగా పనిచేస్తున్న అజారుద్దీన్‌కు కేబినెట్ హోదా ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మాజీ భారత క్రికెట్ కెప్టెన్‌గా దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందిన ఆయన, తెలంగాణ రాజకీయాల్లోనూ తనదైన ముద్రవేసిన నేతగా నిలిచారని సేవాదళం అభిప్రాయపడింది. మంత్రివర్గంలో చేర్చడం ద్వారా మైనారిటీ వర్గం, యువతలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. మంత్రి పదవికి అజారుద్దీన్‌ను ఎంపిక చేసిన ముఖ్యమంత్రికి కెఎన్ఆర్ సేవాదళం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మెకానిక్ బాబా తెలిపారు.

## తుఫాన్ ఆపదను సమన్వయంతో ఎదుర్కొందాం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో రెవిన్యూ, మున్సిపాలిటీ, విద్యుత్, వ్యవసాయ, పోలీస్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్ శాఖల అధికారులు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న రహదారులను ఆర్ అండ్ బి అధికారులు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పంట చేతికి వచ్చిన వేళ తుఫాన్ రైతన్నను తీవ్రంగా నిరాశపరిచిందని, వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులు గ్రామస్థాయిలో పంటపొలాలను పరిశీలించి నష్టం అంచనా వేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేసి పునరుద్ధరణ చేపట్టాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లు తడిసిన ధాన్యాన్ని కూడా పెద్ద మనసుతో కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మిల్లుల వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఎంఈఓలు ఉపాధ్యాయులతో అత్యవసర సమావేశాలు నిర్వహించి, గ్రామస్థాయిలో ఏ సమస్యలున్నా గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, అందులో గుర్తించిన సమస్యలు, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. అకాల ఆపదను ఎదుర్కొనేందుకు పరస్పర సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

## తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం

### కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గత కొన్ని రోజులుగా మొంతా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల మంచాల మండలంలోని అనేక గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. ఈ నేపథ్యంలో బాధితులను పరామర్శించి, వారికి ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం రోజున ఆరుట్ల గ్రామంలో తుఫాన్ ధాటికి కూలిపోయిన గట్ల గణేష్, నూకం రమేష్, చిందం యాదయ్య, బొద్రమోని మల్లేష్, నూకం బన్ని తదితరుల ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే మల్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని, పునరావాసానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు మార సురేష్, ఎన్నిదుల సురేష్, మానిపాటి వెంకటేష్, నూకం మల్లేష్, నూకం బాలరాజు, భాస్కర్ రైనా, ఎండి అశ్రఫ్, ఇంద్రోజు ఆంజనేయులు, నూకం సత్యనారాయణ, నూకం లక్ష్మయ్య, ఆడెపు మధు, నూకం భాస్కర్, నూకం శంకర్, నూకం రమేష్, ఆడెపు బాలయ్య, ఆవ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ప్రచారంలో వన్నాల వెంకట రమణ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్.వన్నాల వెంకట రమణ



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 60 సెంటర్లలో సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు అన్నిచోట్ల ఒకేసారి పాద యాత్ర మరియు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి నగర్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి అమూల్యమైన ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారానికి ప్రజల స్పందన చూస్తుంటే, జూబ్లీహిల్స్ తో పాటు భవిష్యత్తులో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కూడా బీజేపీ సర్కార్ రానున్నది అని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ముగ్గురు అభ్యర్థులలో ఒకరు బి.అర్.ఎస్ అభ్యర్థి సానుభూతి తో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ (మునుపటి ఎం ఐ ఎం అభ్యర్థి ) ఎం.ఐ.ఎం పార్టీ మద్దతు తో చీకటి ఒప్పందం చేసుకొని గెలవాలని చూస్తున్న విషయం ప్రజలందరికి తెలిసినదే. అసలు పోటీ చేసేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థా లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థా అని ప్రజలే అడుగుతున్నారు. ఇద్దరి అభ్యర్థిలతో పోల్చుకుంటే బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి వివాదరహితుడు మరియు మెరుగైన అభ్యర్థి అని ప్రజలు గ్రహించారని జూబ్లీహిల్స్ లో బిజెపి జిల్లా ఎగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ శాసనసభ్యులు దాన్ పాల్ సూర్యనారాయణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్ రావు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



**సైనిక్‌పురి, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సైనిక్‌పురి వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం సంపూర్ణంగా శోభాయమానంగా అలంకరించబడింది. వేద ఘోషల మధ్య స్వామివారి కల్యాణం వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యక్రమానికి పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు మరియు అనేక మంది భక్తులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు. తిరుకల్యాణం అనంతరం దేవస్థాన పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఆధ్యాత్మికతతో నిండిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో 300 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి భావంతో స్వామివారి సేవలో తలమునకలయ్యారు.

## నేడు ‘డయల్ యువర్ డీఎం’

**ఇబ్రహింపట్నం అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఈనెల 31(శుక్రవారం) న సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇబ్రహింపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు తెలియజేయడానికి 9959226141కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమమని ఆయన చెప్పారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే బాలు నాయక్.

**చింతపల్లి, అక్టోబర్ 30:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్ర ముప్పును ఎదుర్కొన్న చింతపల్లి మండలంలోని ఉప్పరపల్లి గ్రామాన్ని గురువారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రత్యక్షంగా సందర్శించారు. ముంపు ప్రాంతాలను జిల్లా అధికారులతో కలిసి పర్యటించి, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో రాకపోకలు అంతరాయం కలిగిన విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే బాలునాయక్ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన...ఉప్పరపల్లి గ్రామానికి నాలువైపులా రోడ్లు దెబ్బతినడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు



పునరావృతం కాకుండా రూ. 6 కోట్ల రూపాయల వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమన్వయం చేసి గ్రామానికి కావాల్సిన డాంబర్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా నాంపల్లికి వెళ్ళే దారిలో లో లెవల్ కల్వర్ట్ నిర్మాణానికి కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు, ఇలాంటి విపత్తు పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని, పంట పొలాల్లో నీటి ముప్పు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ ,మాజీ ఎంపీటీసీ కొండల్ యాదవ్, స్వాతి యాదయ్య, మెండే వెంకటయ్య, శ్రీశైలం, ఉజ్జిని రవీందర్ రావు, మెండే శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మెండే బిక్షం, నేతాళ్ళ నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిగిద్దలో పంట నష్టం అంచనా





**షాద్‌నగర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించారు. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషా స్థానిక అధికారులతో కలిసి వరి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె రైతులు అధైర్యపడకుండా ఉండాలని, 33 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగిన పంటలపై వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. నష్టపోయిన ప్రతి గ్రామంలో అన్ని పంటలను పరిశీలించి, సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించారు.ఈ పర్యటనలో ఫరూక్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ముసురు వర్షంతో పంటలు, రోడ్లు ధ్వంసం

**-గ్రామాల్లో నేలవాలిన వరి పంట**
**-అన్నదాతల్లో ఆందోళన**

**కడ్తాల్, అక్టోబర్ 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
కోస్తా తీరాన్ని దాటినా మొంథా తుపాన్ రంగారెడ్డి జిల్లా రైతాంగానికి దడ పుట్టించింది. ఇటీవల కురిసిన వర్షాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతుల పాలిట ఈ తుఫాన్ శాపంగా మారింది. పంటలు చేతికొచ్చే సమయంలో ఈ ఉపద్రవం ముంచుకురావడం రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పత్తి, మొక్క జొన్న పంటల దిగుబడి తగ్గుతుందని అధికారులు అంచన వేయగా ఈ తుఫాన్ ఎఫెక్ట్ తో మరింత తగ్గే అవకాశం వుంది. బుధవారం ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి జిల్లాలోని కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాలో పంటలు దెబ్బతిన్నాయి.
వరి కోతలు,పత్తి ఏరే సమయం కావడం వీటిపై తుపాన్ ప్రభావం పడింది. వర్షం వలన రోడ్లపై వర్షపు నీరు, అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. వర్షంతో పాటు గాలి వీస్తున్నందున చెరువుల కింద సాగు చేసిన వరి పంట అక్కడక్కడ నేలవాలింది. చేతి కందే సమయంలో తుపాన్ నష్టం కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు సాగు









చేపట్టిన నాటినుంచి ఏదో విధంగా పంటలకు నష్టం కలుగుతూనే ఉందన్నారు. ప్రస్తుతం మొంథా తుపాన్ వలన కోతకు వచ్చిన వరి పంట నేలవాలిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# పెన్షన్ కు సిగ్నల్ కష్టాలు



**కడ్తాల్, అక్టోబర్ 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మండలంలోని మక్తమాధారం గ్రామంలో ఇంటర్ నెట్ లేక వృద్ధులకు పెన్షన్ కష్టాలు మొదలయ్యాయి. గ్రామంలో బ్యాంక్, మీసేవ తదితర సేవలు ఉన్న మొబైల్ టవర్స్ లేకపోవడంతో సిగ్నల్ అందక సేవలకు అంతరాయం ఏర్పడుతుంది. మక్తమాధారం గ్రామంలో బిఎస్ ఎన్ ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరుతున్న సంబంధిత అధికారులు చొరవచూపడం లేదు. దీంతో మొబైల్ వినియోగదారులు, ఇంటర్ నెట్ వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైన స్పందించి టవర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులు మంజూరు చేయండి....

## టి ఆర్ టి ఎఫ్ డిమాండ్...

**హైదరాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలోని 1నుండి 10 మంది వరకు విద్యార్థులు గల ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలకు మొదటి విడత 50% కాంపోజిట్ స్కూల్ గ్రాండ్ విడుదల చేయకపోవడం శోచనీయమని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలకు నిధులు విడుదల చేసినట్టు ఉత్తర్వులలో పేర్కొన్నప్పటికీ ఈ పాఠశాలల స్కూల్ ఖాతాలో మాత్రం నిధులు జమ కాలేదని తెలిపారు. ఇప్పటికైనా పాఠశాల విద్య సంచాలకులు మరియు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష వారు వెనువెంటనే స్పందించి 1 నుండి 10 వరకు విద్యార్థులు గల ప్రతి ప్రాథమిక పాఠశాలకు కాంపోజిట్ స్కూల్ గ్రాండ్ ను ఎస్ఎంసి ఖాతాలో జమ చేయుటకు చర్యలు చేపట్టాలని కోరారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## తహసీల్దార్ యాకన్నా



**ఎలిగేడు, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి ఒక్కరు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ యాకన్నా సూచించారు. గురువారం ముప్పిరి తోట గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అంటరానితనం, కుల వివక్ష వంటి అనుచిత ప్రవర్తనలకు తావు లేకుండా ఉండాలన్నారు. అలాంటి పరిస్థితుల్లో చట్టం ముందు ఎవ్వరూ అతిధులు కాదని స్పష్టం చేశారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై కూడా ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఆర్ఐ జయలక్ష్మి, జీ పీ కార్యదర్శి శిరీష, బీసీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు జల్లి రమేష్, అల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ నిర్మాణంలో భాగమే బీసీ రిజర్వేషన్ సాధన ఉద్యమం టీజేఎస్

**నల్లగొండ, అక్టోబర్ 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధిస్తే పాలనలో ,విద్య, ఉద్యోగాలతో పాటు ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశించాము కానీ గత పది సంవత్సరముల పాలనలో ఉన్న బిఆర్ఎస్ ఆ వైపు అడుగులు వేయకపోగా స్థానిక సంస్థల్లో ఉన్న బీసీ రిజర్వేషన్లను మరింత తగ్గించింది అని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఆనాడే ఉద్యమ కాలంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పినట్లు భౌతిక తెలంగాణను సాధిస్తాం కానీ



సామాజిక తెలంగాణను సాధించుటకు స్వరాష్ట్రంలో రెట్టింపు ఉద్యమము చేయవలసి ఉంటుందనికి అన్నారు. అందులో భాగంగానే సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు ఒక కీలక అడుగు. ఈ నేపథ్యంలో తెలంగాణ జన సమితి తేదీ ఒకటి నవంబర్ 20 25 శనివారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ బషీర్బాగ్ హైదరాబాదులో నిర్వహిస్తున్న బీసీ సదస్సు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ కోదండరాం పాల్గొంటారు. రాజ్యాంగ ప్రక్రియ ద్వారానే రిజర్వేషన్లు పెంపు సాధ్యమని విశ్వసించే అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఈ సదస్సులో పాల్గొని ఉద్యమాన్ని బలపరచ వలసిందిగా కోరుతున్నాం.

# రాంపురం వాగులో జలదీక్ష

**బ్రిడ్జి నిర్మాణం కోసం ఆకునమోని చంద్ర యాదవ్ నిరసన**

**కొల్లాపూర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాంపురం గ్రామానికి చెందిన ఆకునమోని చంద్ర యాదవ్, 25 ఏళ్లుగా పరిష్కారం కాని వాగు సమస్యపై 'ప్రజా గర్జన జలదీక్ష' చేపట్టి జిల్లావ్యాప్తంగా



సంచలనం రేపారు. పసుల వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా స్మశానవాటిక వాగు అవతల ఉండటంతో మృతదేహాల తరలింపులో సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో ధర్నా అనంతరం 2.20 కోట్లు మంజూరైనా, ఎన్నికల తర్వాత పనులు ఆగిపోయాయి. ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చినా 22 నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదని చంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి స్పందించే వరకు దీక్ష కొనసాగుతుందని, వెంటనే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# మెంతా తుఫాన్ బీభత్సం

**పెద్దపల్లి రైతుల ఆవేదన**



**ఎలిగేడు, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: పెద్దపల్లి జిల్లాలో మెంతా తుఫాన్ ప్రభావంతో వరి, పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయి. ఆయా మండలాల్లో వరి పొలాలు నీట మునిగిపోయాయి. పత్తి పంట ఏరే దశలో వర్షానికి తడిసి నల్లగా మారడంతో గుంజర రాలిపోతున్నాయి. నీట మునిగిన పొలాలను చూసి రైతులు కంటతడి పెట్టారు.తెగులను తట్టుకొని ఏరుకుందామన్న ఆశలు వర్షంతో చిగురించాయి. ప్రకృతి వైపరీత్యానికి ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు పిక్కుబిక్కుమంటున్నారు. పంట నష్టాన్ని అంచనా వేస్తున్న జిల్లా అధికారులు, తక్షణమే పరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వనపర్తి అభివృద్ధిపై రాజకీయ జోరులు

**కాంగ్రెస్ ప్రచారం అసత్యం**
**అభివృద్ధి లెక్కలు చూపాలని బీఆర్ఎస్ డిమాండ్**



**వనపర్తి అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని తీవ్రస్థాయిలో విమర్శించారు.కాంగ్రెస్ నేతలు వెయ్యి కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ ఆ వెయ్యి కోట్ల లెక్కలు, ఆధారాలు ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. "శిలాఫలకాలు కాదు, అభివృద్ధి ఉండాలిబీ శ్వేతపత్రం కావాలి" అని గట్టు యాదవ్ స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నామనే అహంకారంతో మాట్లాడటం సరికాదని, ప్రజలు అభివృద్ధి కోసం అధికారాన్ని ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. "గత ప్రభుత్వం కంటే మెరుగైన అభివృద్ధి చూపించినప్పుడు మాత్రమే విమర్శలు చేయాలి" అని సూచించారు .వనపర్తి అభివృద్ధికి కేసీఆర్, నిరంజన్ రెడ్డి ముందుచూపుతో చెక్‌డ్యాంలు నిర్మించారని, నిరంజన్ రెడ్డి నిబద్ధతతో పనిచేసే నాయకుడని ఆయన వివరించారు. "మీలా క్రమశిక్షణ లేకుండా అడ్డదిడ్డిగా పనిచేసే వ్యక్తి కాదు" అని విమర్శించారు.బాయ్స్ గ్రౌండ్ అభివృద్ధి, రోడ్డు విస్తరణ, నూతన మార్కెట్ నిర్మాణం, మార్కెట్ యార్డ్‌లో టౌన్ హాల్ నిర్మాణం వంటి కీలక పనులు వందల సంఖ్యలో నిరంజన్ రెడ్డి కాలంలోనే జరిగాయని గట్టు యాదవ్ గుర్తు చేశారు. "అభివృద్ధి చేసిన వారిని విమర్శించే హక్కు ప్రస్తుత ప్రభుత్వానికి లేదు" అని అన్నారు.పట్టణాభివృద్ధి కోసం టీఎఫ్ఐసీ కేంద్ర నిధులు రూ.18.70 కోట్లు విడుదలైనప్పటికీ, వాటిని తామే తెచ్చిన నిధులుగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేయడం తప్పని గట్టు యాదవ్ తెలిపారు. "ఈ నిధులు సాధారణంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వాటిని చెప్పుకోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు. జీవోలు మారవు, అధికారిక లెక్కలు పరిశీలిస్తే ఎవరి అభివృద్ధి క్షుణ్ణంగా బయటపడుతుంది అని ఆయన అన్నారు. మీ మాటలే మారుతున్నాయి అని పేర్కొన్నారు.వనపర్తి చుట్టుపక్కల చెరువులను భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నిరంజన్ రెడ్డి సుస్థిరంగా అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. "అధికారంలో ఉన్నామని అహంకారంతో బురదజల్లడం మానుకోండి. ప్రజల కోసం మంచి చేస్తే మేము కూడా అభినందిస్తాం" అని గట్టు యాదవ్ వ్యాఖ్యానించారు.

# రైతులకు న్యాయం జరగాలి

**చెవ్వ ప్రమోద్ కుమార్**



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అతి భారీ వర్షాల కారణంగా పంటలు నీట మునిగి తీవ్ర నష్టాన్ని చవిచూసిన రైతులకు వెంటనే న్యాయం జరగాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ గ్రామంలో రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి పరిస్థితిని పరిశీలించారు. వరి, మొక్కజొన్న, పత్తి పంటలు పూర్తిగా నీటిపాలై రైతులు పెట్టుబడి కోల్పోయిన పరిస్థితిని నేతలు వివరించారు. "ప్రస్తుతం రైతుల పరిస్థితి దిన దిన గండంలా మారింది. కనీస పెట్టుబడి కూడా తిరిగి రాని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి నష్టపరిహారం చెల్లించాలి. రైతు లేనిదే దేశం లేదు, ప్రజల మనగడ లేదు" అని వారు పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లించని యెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, ముట్టడులు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మాజీ టౌన్ అధ్యక్షుడు పస్తంబాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఉయ్యాలవాడ భూత అధ్యక్షుడు నరేష్, మల్లారెడ్డి, శ్రీశైలం, నిరంజన్, వెంకటమ్మ, అరుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల,విద్యార్థుల, టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**-టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మూడు దశల ఆందోళన కార్యక్రమాలు**
**-నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు ,నవంబర్ 24న ఐటీడీఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు**

**హైదరాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల, విద్యార్థుల మరియు టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి పి టి ఎఫ్ మూడు దశల ఉద్యమ కార్యచరణ ప్రత్యక్ష నోటీసును గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఏం దిలీప్ కుమార్ గారికి టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబో తిరుపతి లో అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చకినాల అనిల్ కుమార్ నన్నెబోయిన తిరుపతి లు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అధికారుల , ప్రజా ప్రతినిధుల కు అనేకమార్లు ప్రాతిధ్యం చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్న సందర్భంలో సమస్యల పరిష్కారానికి అనివార్యంగా మూడు దశల ఉద్యమ కార్యాచరణను తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవంబర్ 12, 13న పాఠశాలల ముందు, నవంబర్ 24న ఐటీడీఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కాంటాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేలును వర్తింపజేయాలని,అన్ని పాఠశాలలకు ఫ్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు సర్వీస్ పర్సన్ లను నియమించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలకు ప్రత్యేకంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసుకు పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ఆశ్రమ పాఠశాలకు డిజిటల్ బోధనోపకరణాలు, సైన్స్ పరికరాలు మరియు కంప్యూటర్ ల్యాబ్లను మంజూరు చేయాలన్నారు.నాన్ బోర్డర్ విద్యార్థులకు యునిఫాం, పాఠ్యపుస్తకాలు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మొంథా తుఫాన్, అకాల వర్షాల వల్ల పంట నష్టం

**-రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం నేత జూలకంటి రంగన్న డిమాండ్**



**మిర్యాలగూడ, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మొంథా తుఫాన్ మరియు అకాల వర్షాల కారణంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగన్న పేర్కొన్నారు. రైతులతో కలిసి పంటలను పరిశీలించిన ఆయన, నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఎకరానికి రూ.30,000 నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, సిపిఎం శాఖా కార్యదర్శులు సత్యనారాయణ, మోతిలాల్, బధవత్ శ్రీను, రవి, మానేందర్ తదితరులు పాల్గొన్నారు.ఆమనగల్ మండలంలో వర్ష బీభత్సం పంటలపై తీవ్ర ప్రభావం

# వనపర్తి ప్రజా జీవన ప్రమాణాల పరిరక్షణలో అధికారులు అప్రమత్తం కావాలి

**గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి అక్టోబర్ 30( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** వనపర్తి పట్టణంలో చెత్త నిర్వాహణ, డ్రైనేజ్ నిర్వహణ, మరియు శబ్ద కాలుష్య నియంత్రణ అంశాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి సూచించారు.పట్టణ అభివృద్ధి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. చెత్త సేకరణ వాహనాలు అధిక శబ్దం చేసే విధంగా నినాదాలు వినిపించడం ప్రజల్లో అసహనాన్ని కలిగిస్తోందని, వాటిని మర్యాదపూర్వకంగా ప్రజలకు అవగాహన కలిగించే రీతిలో రూపొందించాలని సూచించారు.డ్రైనేజ్ వ్యవస్థల పర్యవేక్షణలో లోపాల వల్ల పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి ప్రవేశించిన ఘటనలు చోటు చేసుకున్నాయని, ఇది మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా 29వ వార్డు ఆర్టీసీ కాలనీలో అసంపూర్ణంగా వదిలిన రోడ్డు పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి పేరుతో అవసరంలేని పనులు కాకుండా, పట్టణ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పర్యావరణానికి అనుకూలంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పొల్యూషన్ నియంత్రణ, చెత్త నిర్వాహణ, డ్రైనేజ్ మెరుగుదలపై ప్రజలతో పాటు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు."వనపర్తి మన ఊరు దీన్ని సుందరమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా మలచడం మనందరి బాధ్యత" అని రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్‌కు విద్యార్థుల మద్దతు




**మాడుగుల, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాడుగుల మండలంలో ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ విజయవంతంగా కొనసాగింది. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌లలో రూ.8500 కోట్ల పెండింగ్‌పై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కురిమిద్ద శివ విమర్శించారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించి పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, శివ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ,అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఎన్.జి. కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆత్మకి శాంతి చేకూరాలని తెలిపారు.

# తెల్కపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గుగులోతు తరుణ్



**తెల్కపల్లి, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెల్కపల్లి మండల కేంద్రంలో నూతన రెగ్యులర్ ఎంపీడీవోగా గుగులోతు తరుణ్ బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన తరుణ్ ఐఐటీ భువనేశ్వర్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై, కొంతకాలం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేశారు. అయితే ప్రజలతో నేరుగా మమేకమై సేవ చేయాలనే సంకల్పంతో గ్రూప్–1 పరీక్షకు సిద్ధమై మొదటి ప్రయత్నంలోనే విజయాన్ని సాధించారు. తరుణ్ మాట్లాడుతూ "తోటి ఉద్యోగులు, మండల ప్రజలు సహకరిస్తే అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాను. మా శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, అవసరాల విషయంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటాను" అని తెలిపారు. యువతలో సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా ఆయన నియామకం అభినందనీయంగా నిలిచింది.

# కొమ్మేపల్లి గురుకుల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే మరియు అధికారులు

**దేవరకొండ, అక్టోబర్ 30: (నీలగిరి ఎక్స్ ప్రెస్).** ఇటీవల తెలంగాణలో విస్తృతంగా ప్రభావం చూపిన మొంథా తుఫాన్ కారణంగా అనేక ప్రాంతాలు తీవ్ర వర్షాల బారిన పడి నష్టం చవిచూశాయి. ఈ నేపథ్యంలో దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు కూడా ముంపు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు.ఎమ్మెల్యే ముందుగా తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పాఠశాలలు ఇలాంటి పరిస్థితుల్లో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొమ్మేపల్లి గిరిజన గురుకుల బాలుర






పాఠశాలలో నీరు నిల్వ ఉండటం, గదులు దెబ్బతినడం వంటి అంశాలు నిర్లక్ష్యం చేయరాదని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత మరియు విద్యా ప్రమాణాలు కాపాడడం ప్రభుత్వం బాధ్యతని ఆయన అన్నారు. ఈ సందర్భంగాబీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తక్షణం కల్పించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారి చేశారు.తరగతులు నిలిచిపోకుండా విద్యార్థుల సిలబస్ సమయానికి పూర్తయ్యేలా ప్రత్యేక బోధనా ప్రణాళిక రూపొందించాలని కోరారు.వర్షపు నీటితో నిండిన తరగతి గదులు, ఆవరణ, మురుగునీటి వ్యవస్థను తక్షణం శుభ్రపరిచి విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ పర్యటనలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో, విద్యా శాఖ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆమనగల్ మండలంలో వర్ష బీభత్సం

## పంటలపై తీవ్ర ప్రభావం

**ఆమనగల్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్ మండలంలో నిన్న కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లో పంటలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు పలు గ్రామాల్లో పర్యటించి పంటల స్థితిగతులను పరిశీలించారు. నికిత పోలేపల్లి క్లస్టర్, భూదేవి ఆకుతోటపల్లి క్లస్టర్, గాయత్రి ఆమనగల్ క్లస్టర్, మీనాక్షి రామంతల క్లస్టర్‌లలో నష్టపోయిన పంటలను వారు పరిశీలించారు.పర్యవేక్షణ అనంతరం మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిన్న కురిసిన అధిక వర్షానికి పత్తి



పంటల్లో నీరు నిలిచిపోయిందని, రైతులు వెంటనే నీటిని తొలగించి, ఎక్కడా నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం తగ్గిన నేపథ్యంలో పత్తి పంట తిరిగి పూర్వస్థితికి చేరే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా వరి పంటల్లో గాలుల ప్రభావంతో కొన్ని చోట్ల మొక్కలు నేలపై పడిపోయాయని, రైతులు ఆందోళన చెందకుండా వాటిని జాగ్రత్తగా పైకి లేపి జడలు వేసి నిలబెట్టాలని సూచించారు. పొలాల్లో నిలిచిన నీటిని పాయల ద్వారా బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చివరి దశలో ఉన్న వరిపై మొలకలు, గింజల రంగు మారకుండా ఉండేందుకు లీటర్ నీటికి 50 గ్రాముల కళ్ళు ఉప్పు కలిపి పిచికారి చేయాలని వివరించారు. ఇది వరి కంకులపై గింజలు మొలకెత్తకుండా, రంగు మారకుండా చేస్తుందని తెలిపారు.ఈరోజు నిర్వహించిన పర్యవేక్షణలో ఆరు ఎకరాల్లో వరి పంట నేలకొరిగినట్లు గుర్తించామని, ఈ వివరాలను ప్రాథమిక నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు నివేదించామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# మాడుగుల మండలంలో వర్ష బీభత్సం

## పత్తి పంట నష్టంపై అధికారుల పరిశీలన

**మాడుగుల, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాడుగుల మండలంలోని నర్సాయిపల్లి, ఇర్విన్, అజిలాపూర్ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి డి. అరుణకుమారి, విస్తరణ అధికారి ప్రియాంక నేతృత్వంలో అధికారులు పంటల స్థితిగతులను పరిశీలించారు. రైతులు నూనె పార్వతమ్మ, నాగార్జున తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ వర్షపు నీరు పొలాల్లో నిలిచిపోవడం వల్ల పత్తి మొక్కలు ఎర్రబారే



లక్షణాలు కనిపిస్తున్నాయని, వెంటనే నీటిని పూర్తిగా బయటకు పంపించి పొలాన్ని ఆరబెట్టాలని సూచించారు. పంటను పునరుజ్జీవింపజేయడానికి లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున 19:19:19 పోషకాన్ని లేదా 13-0-45 పోషకాన్ని కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఇది ఎర్ర గుమ్మడి, ఎర్రబారిన చేలు వంటి సమస్యల నుండి పంటను రక్షించగలదని వివరించారు. అధికంగా నష్టపోయిన పత్తి చేలను విస్తరణ అధికారులు తమ తమ క్లస్టర్లలో తిరిగి పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయనున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా సూచించిన విధంగా చర్యలు తీసుకుంటే పంట పునరుత్తేజం పొందే అవకాశముందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్య సంస్థల బంద్ విజయవంతం

**ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్.**

**దేవరకొండ అక్టోబర్ 30. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణ కేంద్రంలోని 500 పైచిలుకు మంది విద్యార్థులతో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసిస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నెరవేర్చలేని హామీలను ఇచ్చి గద్దనెక్కారు అన్నారు.. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం




లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునిచ్చాయి.బందు ప్రశాంతంగా ముగిసింది అని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నక్క గణేష్, ముత్యాల రామలింగం గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి, వరుణ్ తేజ్,శు శీల్,మహేష్,మనోహర్,మంజుల, అశ్విని, స్వాతి, రేణుక యమున సరస్వతి,గీత, అంజలి కళ్యాణి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి

## హౌసింగ్ పీడీ రాజేశ్వర్



**ఎలిగేడు, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులతో ఇళ్ల పురోగతిని సమీక్షించారు.మొదటి విడతలో మంజూరైన గృహాలు ఇంకా ప్రారంభం కాకపోతే, లబ్ధిదారులకు ఎస్‌హెచ్‌జీ మహిళా గ్రూపుల ద్వారా రూ.1లక్ష రుణ సదుపాయం ఉందని, వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. బేస్మెంట్ పనులను త్వరగా పూర్తి చేసి, పీఎం అవాస్ యాప్‌లో సర్వే వివరాలను అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, హౌసింగ్ డీఈ పరమాచారి, ఎంపీవో కిరణ్, ఎఈ నవ్య, ఐకేపీ ఏపీఎం గీతా, ఏపీఓ సదానందం, సీసీలు రాజ్ కుమార్, పద్మ, నిర్మల, పంచాయతీ కార్యదర్శులు పున్నమయ్య, హరి బాబు, సురేష్, మహేష్, పాపన్న, అంజలి, లలిత, శ్రావణ్ కుమార్, శివకుమార్, మాసోద్దీన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయానికి రూ.1.18 లక్షల ఆర్థిక సహాయం



**ఎలిగేడు, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి గురువారం కుమ్మరికుంట మహేష్, అరుణ దంపతుల కుమారుడు తరుణ్ సౌమ్య రూ.1,18,116 ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షం కలగాలని శుభాశీస్సులు తెలిపారు.

# గట్ల నర్సింగాపూర్ బ్రిడ్జి కూలి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**హుస్నాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండల పరిధిలో గట్ల నర్సింగాపూర్ కమాన్ నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద ఉన్న చిన్న బ్రిడ్జి గురువారం కూలిపోయింది. పక్కనే ఉన్న వాగు ఉధృతిగా ప్రవహించడంతో బ్రిడ్జి సైడ్ రావి కరెంటు స్తంభాలు కూడా కూలిపోయాయి.ఈ ఘటనతో చుట్టుపక్కల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. రవాణా మార్గం తెగిపోవడంతో గ్రామ ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. బ్రిడ్జి మరమ్మతులు చేపట్టి, పంట నష్టానికి పరిహారం అందించాలని అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మండల అభివృద్ధి అధికారిని సన్మానించిన కారోబార్లు

**కమాన్ పూర్: అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండలానికి కొత్తగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ సాదినేని ప్రియాంక ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కమాన్ పూర్ మండల కరోబార్ల సంఘం మండల అధ్యక్షులు బర్ల భూమయ్య ,మంగ సంతోష్, రాచకొండ భీమరాజు, బూస సాకేత్, దుర్గం రాజు, సాగర్ల నరేష్ ,అగ్గిమల సతీష్ ,మేడ గోన శ్రీనివాస్ ,నల్లవెల్లి సత్యనారాయణ, ఓదెలు, మరాల రమేష్, ఇరుగురాల శంకరయ్య, మందల విజేందర్రెడ్డి అన్ని గ్రామ పంచాయతీల కారోబార్లు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జిల్లా నాయకులు

**నల్లగొండ ,అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతుల పంటలు మార్కెట్లలో అమ్మకానికి వచ్చిన సమయంలో వర్షాల కారణంగా తీవ్ర నష్టం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం ఆధ్వర్యంలో నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఈ సంవత్సరం రైతాంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. వరి నాటినప్పటి నుండి యూరియా దొరకక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు పండిన పంటను అమ్మాలనుకున్నా వర్షం ఒకవైపు, రైస్ మిల్లర్ల సిండికేట్ మరోవైపు రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది," అని తెలిపారు.ఒక్కో లారీ ధాన్యానికి 4 నుండి 13 క్వింటాళ్ల ధాన్యాన్ని కట్ చేయడం తీవ్రమైన అన్యాయమని ఆయన అన్నారు. గతంలో పంట నాణ్యత ఆధారంగా కోతలు విధించని ప్రభుత్వం, ఈసారి ఎందుకు ఇలా జరుగుతోందని రైతులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపడం, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ లోపం తీవ్రంగా ఉందని ఆయన విమర్శించారు జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లను ఆజమాయిష్ చేసే స్థితిలో లేదు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి. ఇప్పటికే పత్తి రైతులు తీవ్ర నష్టపోయారు, పెట్టుబడులు కూడా తిరిగి రాని స్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ కూడా నేటికీ రాలేదు," అత్యధిక వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపు రాజు, మండల కమిటీ సభ్యులు సైదులు, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, జంజిరాల శ్రీను ప్రతాపరెడ్డి, వెంకన్న, రుద్రాక్షి రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల బస్తాలు కొట్టుకుపోయి రైతుల ఆవేదన



**భీమదేవరపల్లి, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లె గ్రామంలో వర్ష బీభత్సం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. వాగు ఉధృతి పెరగడంతో పొలాల్లో పోసిన వడ్లు నీటిలో కొట్టుకుపోయాయి. సుమారుగా 700 బస్తాలకుపైగా ధాన్యం నష్టపోయింది. ట్రాక్టర్ ద్వారా ధాన్యం దాటించేందుకు ప్రయత్నించిన రైతులు వాగు ఉధృతిని చూసి భయంతో వాహనాన్ని వదిలేసి ఎత్తు ప్రదేశాలకు చేరుకున్నారు.నష్టపోయిన రైతుల్లో గోనెల సంపత్, తొర్రి ఐలయ్య, ఓడతం రవి, సన్నీల్లా రవి ఉన్నారు. గ్రామంలో 20కి పైగా ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రోడ్డుకు ఇరువైపులా నష్టం సంభవించగా, పక్కనే ఉన్న పంట పొలాలు, సెంటర్లో నిల్వ ఉన్న ధాన్యం పూర్తిగా నాశనమైంది. ఎటు చూసినా నీటిమయం, ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఎస్ పోతారంలో గ్రామం మెడబోయిన ఆంజనేయులు కు చెందిన రెండు ఎకరాల పొలం పూర్తిగా చిత్తడిగా మారింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుండే కుమార్



**మహేశ్వరం, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామంలో బూర్గుల రామయ్య కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పెళ్లి అనేది ఒకరిగా ఉండి ఇద్దరిగా మొదలై, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లే దాంపత్య జీవితం కావాలి" అని ఆకాంక్షించారు. బూర్గుల రామయ్య కుటుంబ సభ్యులతో పాటు కుమార్ అభిమానులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### - బీజేపీ నేత దొంత కర్ణకర్



**చిగురుమామిడి, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండల రైతులు ఇటీవల తుఫాన్ కారణంగా తీవ్ర నష్టాన్ని చవి చూశారని, దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుడు దొంత కర్ణకర్ ఆరోపించారు. రైతు రక్తమోడుతూ పండించిన పంటలు నీటిలో కొట్టుకుపోవడం, కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసిన రైతులకు నెల రోజులైనా మిల్లులు అలాట్ చేయకపోవడం కాంగ్రెస్ నాయకుల అసమర్థతను బట్టబయలుచేస్తోందని ఆయన విమర్శించారు.రైతుల గోసను పట్టించుకోని కాంగ్రెస్ నాయకత్వం, వారి కన్నీటిలో కొట్టుకుపోతుందని స్పష్టంగా హెచ్చరించారు. తుఫాన్ వల్ల తడిసిన వడ్లను ఎలాంటి షరతులూ లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు గరిష్ట మద్దతు ధర కల్పించాలని, మండలవ్యాప్తంగా పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు పక్షాన నిలిచే ప్రభుత్వమే నిజమైన ప్రజాప్రభుత్వమని, బీజేపీ రైతులకు అండగా ఉంటుందని దొంత కర్ణకర్ స్పష్టం చేశారు.

# హుస్నాబాద్ మార్కెట్ యార్డు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### -తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ





**హుస్నాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాలకు ధాన్యం కొట్టుకుపోయిన నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం మార్కెట్ యార్డును సందర్శించారు. పై నుండి వచ్చిన వరదతో వరి ధాన్యం నీటిలో మునిగిపోయిన పరిస్థితిని ఆయన పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ అధికారులను ఆదేశించిన మంత్రి, తన ధాన్యం పూర్తిగా నష్టపోయిన రైతు వీరవ్వకు తక్షణ సహాయంగా రూ.10,000 అందించారు. మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులతో చర్చించారు. తుఫాన్ ప్రభావంతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఊహించని విధంగా వర్షం కురిసిందని, వందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం కొట్టుకుపోయిందని, వేలాది టన్నులు తడిసిపోయాయని మంత్రి వివరించారు. పంట, ప్రాణ, పశు నష్టం సంభవించిన ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం సహకరించాలని కోరారు. రేపు ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారని, అధికారులకు రైతుల నష్టాన్ని పూర్తిగా రికార్డ్ చేయాలని ఆదేశించామని తెలిపారు. ముగ్గురు గల్లంతైన ఘటనపై అధికార యంత్రాంగం శ్రమిస్తోందని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని చెప్పారు.వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని, రోడ్లు తెగిపోవడం, కల్వర్టులు కూలిపోవడం వంటి భారీ నష్టం జరిగినా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే నాయిని పర్యటన



**వరంగల్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని గోకుల్ నగర్, గాంధీ నగర్, సమ్మయ్య నగర్ ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తూ ఉదయం నుంచే పర్యటన చేపట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు సాయంగా క్రెడాయి వరంగల్ వారు తమ సిఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు 1,500 మందికి అన్నదానం మరియు తాగునీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం 100 రోడ్ (శ్యామల గార్డెన్స్), పోతన నగర్ ప్రాంతాల్లో నిర్వహించారు. తుఫాన్ బాధితులకు అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని క్రెడాయి వరంగల్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాయిని అమరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్, చైర్మన్ తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్. రజనీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డి, కోశాధికారి వరుణ్ అగర్వాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. రాజ్‌కుమార్, ఈసీ సభ్యులు మనోహర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ లో వర్ష బీభత్సం

### జలమయమై రోడ్లు





**సైదాపూర్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలో రోడ్ల పరిస్థితి ప్రమాదకరంగా మారింది. సోమరం -బుడిదిపల్లి చౌరస్తా వద్ద రహదారి పూర్తిగా దెబ్బతినడంతో మొలంగూర్, కరీంనగర్ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాటడం కష్టమే కాదు, ప్రాణహానికరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా, సైదాపూర్ మాత్రం అభివృద్ధి వెలికిపోతూనే ఉంది. కరీంనగర్ జిల్లాలో ఇంకా వెనుకబడిన మండలంగా నిలిచిపోయిన సైదాపూర్ పరిస్థితిని చూస్తే, పరిపాలన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. హుజురాబాద్‌లోని ఎంజీబీ హాస్టల్లో ఉన్న విద్యార్థులను తీసుకెళ్లేందుకు టీచర్లు వెనుకాడుతున్న పరిస్థితి రోడ్ల దుస్థితిని ప్రతిబింబిస్తోంది.ప్రజల భద్రత, అభివృద్ధి కోసం అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సైదాపూర్ అభివృద్ధి ఎప్పుడో అనే ప్రశ్నకు సమాధానం రావాల్సిన సమయం ఆసన్నమైంది.

# తుమ్మల చెరువు కాలువ తెగిపోవడంతో భారీగా పంట నష్టం



**సైదాపూర్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని తుమ్మల చెరువు కింద కట్టు కాలువ తూము తెగిపోవడంతో పక్కనే ఉన్న వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి, ఆరేపల్లి, సోమారం, బూడిదిపల్లి గ్రామాల్లోని పంట పొలాలు నీటమునిగిపోయాయి. ఒక్క రాత్రిలోనే వర్షపు నీరు ఉధృతంగా పొలాల్లోకి వచ్చి రైతుల సంవత్సరపు శ్రమను నాశనం చేసింది."ఏం చేయాలో అర్థం కావట్లేదు" అంటూ రైతులు కన్నీటి ధారలతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పున్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేస్తూ తక్షణమే అధికారులు వచ్చి పరిస్థితిని పరిశీలించి, నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం ప్రకటించాలని కోరుతున్నారు.ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

**రామగిరి అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ రోజు పెద్దపల్లి లో స్వరూప గార్డెన్ లో అల్వాల వెంకన్న కుమారుడు మధుకర్-శ్రావ్య గార్ల వివాహంలో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తీగల సమ్మయ్య, సదానందం, బాపురావు, అల్వాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి మాకు న్యాయంచేయండి అని రైతుల ఆవేదన



**హుస్నాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తుఫాన్ బీభత్సం రైతుల జీవితాలను తాకింది. మొంథా తుఫాన్ ప్రభావంతో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి, వడ్లు మోరుల్లోకి, డ్రైనేజీల్లోకి కొట్టుకుపోయాయి. ఈ దృశ్యం హుస్నాబాద్ పట్టణాన్ని కదిలించింది. వర్షంలో కొట్టుకుపోయిన వడ్లను చేతులతో ఎత్తుకుంటూ గుండెలవిసేలా రోదించిన మహిళా రైతు ఆవేదన ప్రతి ఒక్కరి హృదయాలను తాకింది. "ఇంత కష్టపడి పండించిన ధాన్యం ఇలా నాశనం అయిపోయింది దయచేసి మాకు న్యాయం చేయండి సార్" అంటూ ఆమె కన్నీటి విన్నవింపు కలెక్టర్‌ను కదిలించింది. జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డును సందర్శించిన సమయంలో, ఆ మహిళా రైతు ఆయన కాళ్లు మొక్కి తన బాధను వ్యక్తం చేశారు. ధాన్యం పూర్తిగా పాడైందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. వడ్ల కుప్పలు మట్టిలో మునిగిపోయిన నేపథ్యంలో, రైతులు కుటుంబాలతో కలిసి వర్షంలో తడుస్తూ ధాన్యాన్ని రక్షించేందుకు శ్రమించారు. యార్డ్ అంతా చెరువులా మారిపోయింది. కలెక్టర్ బాధిత రైతులను పరామర్శించి, తడిసిన ధాన్యంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.స్థానిక రైతు సంఘాలు ప్రభుత్వం తక్షణం ప్రత్యేక నష్టపరిహారం ప్రకటించాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వం అండగా ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం మిల్లులకు తరలించాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి



**సిరిసిల్ల, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిరిసిల్ల జిల్లాలో తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షం అన్నదాతల ఆశలను నీరుగార్చింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి గురువారం ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితం కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, నత్తనడకన కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుండటంతో వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం రైతులకు అనుకూలంగా లేకపోయినా, మ్యాచర్ కండిషన్ అనే నిబంధనను పక్కనపెట్టి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లతో చర్చించి, మాచర్‌ను పట్టించుకోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలని, మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు లారీలు కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు రామచంద్రం రెడ్డి, గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు గణేష్, మల్లేష్ యాదవ్, నాయకులు గంట అశోక్, నాగరాజు గౌడ్, మహేష్ యాదవ్, డాక్టర్ సత్యనారాయణ, రవీందర్, శ్రీశైలం, వాజిద్ హుస్సేన్, దేవేందర్ యాదవ్, నర్సింలు, దేవరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, రాకేష్, సాయి, కిరణ్, నర్మల సాయి, దేవేందర్ నాయక్, రవీందర్ నాయక్, నరేష్, రాజేష్, నవీన్, సంతోష్ చారి, శేఖర్, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి: రైనా నాయక్



**అక్కన్నపేట, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రం పంతులు తండా గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో బీజేపీ గిరిజన మోర్చా అక్కన్నపేట మండల అధ్యక్షుడు రైనా నాయక్ గురువారం ఐకేపీ సెంటర్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఆరబోసిన ధాన్యం కుప్పల కింద వరద నీరు ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసిపోయాయని, సరైన టార్పలిన్ కవర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్లపాలు అయింది. ప్రభుత్వం ఐకేపీ సెంటర్‌లో సరైన వసతి కల్పించడంలో పూర్తిగా విఫలమైంది" అని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని బేషరతుగా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైనా నాయక్ డిమాండ్ చేశారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులకు సరిపడా టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యం రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు, బీజేపీ నాయకులు లావుడ్య అమీనా, లావుడ్య సంతోష్, లావుడ్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో రైతుల గోడు వినేవారే లేరు



**హుస్నాబాద్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలో మెంతా తుఫాన్ బీభత్సంతో పంటలు నష్టపోయిన రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే, వారి సమస్యలను పట్టించుకునే అధికారులు లేక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో నిలిచారు. నియోజకవర్గానికి చెందిన ఏడీఏ పదవిలో రెగ్యులర్ అధికారిని నియమించకుండా ఇన్‌చార్జ్ అధికారితో వ్యవహరించడమే కాక, హుస్నాబాద్ పట్టణ ఏఈఓ సెలవులో ఉండటంతో ఆయన కూడా అందుబాటులో లేరు. మండల ఏవోకు ఫోన్ చేసినా స్పందన లేకపోవడం రైతుల ఆవేదనను మరింత పెంచుతోంది.మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గమైన హుస్నాబాద్‌లోనే రైతులు తమ గోడును చెప్పుకునే వేదిక లేక అల్లాడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో పంటలు నీటమునిగి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాల్సిన సమయంలో అధికారుల గైర్హాజరీ బాధాకరమని రైతులు వాపోతున్నారు. వెంటనే పూర్తిస్థాయి వ్యవసాయ అధికారులను నియమించాలని, బాధిత రైతులకు తక్షణమే సహాయం అందించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రైతు నాయకుడు ఐలేని శంకర్ రెడ్డి మాట్లాడుతూ వరి పంట నష్టానికి ఎకరానికి 40,000, పత్తి మరియు మొక్కజొన్నకు ఎకరానికి ?50,000 నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలిచి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హరీష్ రావును పరామర్శించిన సునీల్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ మంత్రి, శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల పరమపదించడంతో కరీంనగర్ మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులు అర్పించారు.

# వరంగల్ వరదల్లో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల సేవా చైతన్యం



**వరంగల్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ నగరాన్ని ముంచెత్తిన వరదల సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్వయంసేవకులు సేవా చైతన్యంతో ముందుకొచ్చారు. కాశిబుగ్గ నగర్‌కు చెందిన స్వయంసేవకులు లోతట్టు ప్రాంతమైన ఎస్.ఆర్. నగర్‌లో నీటమునిగిన ఇళ్లలో చిక్కుకున్న ప్రజలను వరంగల్ ఎమ్మార్వో, పోలీసుల సహకారంతో శుభం గార్డెన్‌కు సురక్షితంగా తరలించారు. ఇదే సమయంలో వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై చింతగట్టు వద్ద వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. స్వయంసేవకులు అక్కడ ట్రాఫిక్ క్లియర్ చేయడంలో సహకరించారు. హనుమకొండ ప్రాంతానికి చెందిన స్వయంసేవకులు 250 భోజన పొట్లాలు సిద్ధం చేసి వరద బాధితులకు పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ప్రాణహిత సేవలతో ప్రజల మనసులు గెలుచుకున్నారు. సహాయక చర్యల్లో వారి చొరవ, సమయస్ఫూర్తి ప్రశంసనీయంగా నిలిచింది.

# అక్కన్నపేటలో ఇద్దరు గల్లంతు

## సిద్దిపేట కలెక్టర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్



**హుస్నాబాద్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో మల్లంపల్లి చెరువులో ఇద్దరు (భార్యభర్తలు) గల్లంతయ్యారనే సమాచారం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కొద్దిసేపటి క్రితం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.బైక్ లభ్యమైనప్పటికీ ఇద్దరి ఆచూకీ తెలియలేదని కలెక్టర్ వివరించగా, వెంటనే ఎస్డీఆర్ఎఫ్ టీంలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అవసరమైతే అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానిక బీజేపీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని, వర్ష బాధిత ప్రాంతాల్లో పర్యటించాలని పిలుపునిచ్చారు.

# మల్కాపూర్ లో సుడా చైర్మన్ పర్యటన

## శాశ్వత పరిష్కారానికి హామీ



**కరీంనగర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మల్కాపూర్ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలతో నీట మునిగిన లక్ష్మీ హోమ్స్ కాలనీలోని ఇండ్లను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తాత్కాలికంగా నీటిని బయటకు పంపించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి నిల్వల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఆయన, కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు వచ్చిన సుడా చైర్మన్ పర్యటనకు స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# కానిస్టేబుల్ ఉమాకు బీజేపీ అభినందనలు

## గ్రూప్ 2లో ఎంపికపై ప్రశంసలు



**కేశంపేట్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కేశంపేట్ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉమా ఇటీవల గ్రూప్ 2లో ఎంపిక కావడంతో బీజేపీ మండల నాయకులు అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, గ్రూప్ 2లో ఎంపికై సెక్రటేరియట్‌లో బాధ్యతలు చేపట్టనున్న ఉమా కృషి ప్రశంసనీయమని యువ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమా మరిన్ని ఉన్నత పదవులకు ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఆమె విజయాన్ని బీజేపీ నాయకులు హర్షంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కల్వకుల్ తిరుపతి, పిప్పళ్ళ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి: ఎనుగుల అనిల్



**శంకర్ పట్నం, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శంకర్ పట్నం మండలంలో అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మార్కెట్ యార్డులో ధాన్యం కొట్టుకుపోయిన దృశ్యాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ పరిశీలించారు. వాగు ఉధృతితో యార్డులోకి నీరు ప్రవేశించి ధాన్యం నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని, నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ రైతుల పక్షాన ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు.

## బాల్య వివాహాలు, ఆగయిత్యాలపై అవగాహన

**- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలపై సదస్సు**



**కరీంనగర్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ బ్యాంకు కాలనీలోని డీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియు-జికేవై) పథకం ద్వారా వోక్సి టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, బాలలపై జరుగుతున్న ఆగయిత్యాలపై చైతన్యం కల్పించారు. "ఇలాంటి ఘటనలు కనిపించినప్పుడు 1098 ఉచిత నంబర్‌కు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి" అని చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధులు సుందరగిరి సాయికిరణ్ గౌడ్, ప్రియాంక సూచించారు. కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, శిక్షకులు జక్కుల రాజు, స్పందన, శ్రీనివాస్, యువత విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలసదనము, శిశు గృహాల్లో స్వచ్ఛత సేవా కార్యక్రమం



**కరీంనగర్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలోని బాలసదనము మరియు శిశు గృహ పరిసరాల్లో గురువారం స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ ప్రవళిక, బాలసదన్ సూపరింటెండెంట్ సంతోషిని, శిశు గృహ సోషల్ వర్కర్ ఇన్‌చార్జ్ సాదినేని రమేష్, ఏఎన్ఎం రమా, కీర్తి మరియు బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**




**మంచిర్యాల, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాల ద్వారా నాన్ ఓవెన్ సంచులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందించడంలో భాగంగా ఈ సంచులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు మరో వేలిముద్ర అవసరమని స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్న చౌక ధరల దుకాణంలోనే ఈ సంచి అందుబాటులో ఉంటుందని, పోర్టబిలిటీ ద్వారా ఇతర షాపులలో బియ్యం తీసుకునే వారికి ఈ సదుపాయం వర్తించదని తెలిపారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

**-ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి .**
**-ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి.**
**-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ .**



**దేవరకొండ అక్టోబర్ 30. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని బీసీ హాస్టల్ ను బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని ఆయన కోరారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి అని ఆయన అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి అని ఆయన అన్నారు.తక్షణమే కాస్మోటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండు చేశారు.బీసీ,ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ను ప్రభుత్వం గాలికి వదిలి వేసింది అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్,అనిల్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మామిడిపల్లికి త్వరలోనే ఆర్టీసీ బస్సులు : కిచ్చెన్న



**మహేశ్వరం, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని మామిడిపల్లి గ్రామానికి త్వరలోనే ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి రానున్నాయని కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. బడంగ్ పేట కార్పొరేషన్‌లో అతిపెద్ద గ్రామమైన మామిడిపల్లిలో ప్రజలు రోజూ పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు సొంత వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని, రవాణా సౌకర్యం లేక మహిళలు, విద్యార్థులు, చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ ఛైర్మన్ నరేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, లాల్ సతీష్, జంగయ్య తదితరులు కేఎల్ఆర్‌ను కలిసి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన కిచ్చెన్న, ఆర్టీసీ అధికారులను కోరుతూ మామిడిపల్లికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవలే ఆర్కేపురం డివిజన్‌లో పలు కాలనీలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ఉచిత ప్రయాణం ద్వారా డబ్బులు ఆదా అవుతున్నాయని మహిళలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. "బస్సు లేని ఊరు, కాలనీ లేకుండా చేస్తాం" అని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిళ్ల నరేందర్, రాజ్ కుమార్, చీమలదారి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహదేవ చెరువుకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**తలకొండపల్లి, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్జాల్ గ్రామంలోని ప్రసిద్ధి చెందిన సహదేవి సముద్రం చెరువు 45 ఏళ్ల తరువాత అలుగు పారడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహదేవమ్మ మాతకు చీర, సారే, గాజులు సమర్పించి, అలుగు వద్ద పూజలు చేశారు.వెల్జాల్ సహా పది గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు చెరువు అలుగు కోసం ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్నారని, వారి కల నెరవేరిందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిసిసి, డిసిసి, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై తహసీల్దార్‌కు బీఎస్పీ వినతిపత్రం



**వెల్దండ, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొట్ర గ్రామంలో ప్రభుత్వ లావు భూముల్లో అనుమతులు లేకుండా పౌల్ట్రీ ఫాం, కిరాణ దుకాణాల నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని గ్రామ పంచాయతీ సెక్రటరీ భాస్కర్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ బీఎస్పీ మండల అధ్యక్షుడు నీరటి రమేష్ తహసీల్దార్ కార్తీ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.నిర్మాణాలు తక్షణం ఆపి విచారణ జరిపించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సెక్రటరీని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్, దీపక్, జగదీష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన

**కరీంనగర్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత నేడు, రేపు కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ముందుగా హుజురాబాద్, మానకొండూరు, చొప్పదండి ప్రాంతాలను సందర్శించి, కరీంనగర్ పట్టణంలో రాత్రి హాల్ట్ చేస్తారు. అనంతరం వివిధ రంగాల నిపుణులతో సమావేశమవుతారు. తాను తీసుకున్న నిర్ణయాల నేపథ్యాన్ని ఈ సందర్భంగా వివరించనున్నారు. అంబేద్కర్ విగ్రహం, పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు, బీసీ రిజర్వేషన్లు, బీసీ డిక్లరేషన్ అంశాలపై 72 కులాలతో కలిసి సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వం బిల్లు, జీవో విడుదల చేసిన నేపథ్యంలో ఈ పర్యటన సామాజిక తెలంగాణకు దిక్సూచి కావాలని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు.కవిత పర్యటన సందర్భంగా మేధావులు, విద్యావంతులు, వైద్యులు తదితరులు ఆమెను కలవనున్నారు. తగిన సలహాలు, సూచనలు తీసుకొని జాగృతిని బలోపేతం చేయనున్నారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లలో కదలిక రావడానికి కవిత కృషి కీలకమైందని, జాగృతిలో కలిసి పని చేయడానికి పలువురు ముందుకు వస్తున్నారని వెల్లడించారు.

## సీజే గవాయిపై దాడి

**దళితుల ఆత్మగౌరవంపై దాడే**




**మహేశ్వరం, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడిని దళితుల ఆత్మగౌరవంపై దాడిగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగల బాబు మాదిగ అభివర్ణించారు. మహేశ్వరం కేంద్రంలో జరిగిన ఎంఎస్పి కీలక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఆత్మగౌరవం జోలికొస్తే సహించేది లేదు. రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి చేసినట్లే ఈ ఘటన" అని అన్నారు. 20 రోజులు గడిచినా దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు కాకపోవడం, అరెస్టు జరగకపోవడం తీవ్రంగా నిరసనీయమని పేర్కొన్నారు. "ఇది ఉన్నత కులానికి చెందిన జడ్జిపై జరిగి ఉంటే దేశమంతా రగిలిపోయేది" అని ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, రాజ్యాంగాన్ని గౌరవించేందుకు నవంబర్ 1న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీ తేడా లేకుండా రాజ్యాంగ విలువలను నమ్మే ప్రతీ ఒక్కరూ పాల్గొని మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## అకాల వర్షం రైతన్నను ఆగం చేసింది

**- నష్టపరిహారం ఇవ్వాలి: బైరెడ్డి రాంరెడ్డి**



**ఎలిగేడు, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పంట కోతకు సిద్ధమైన సమయంలో మొంథ తుఫాన్ ఎలిగేడు మండల రైతన్నలను ఆగం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో వరి పొలాలు నీటమునిగి పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని తెలిపారు.రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించి, సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 10,000 చొప్పున పరిహారం అందించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే సొంత మండలం అయిన ఎలిగేడు ప్రాంతానికి ప్రభుత్వం ఎంత నిధులు తెస్తుందో చూడాల్సిందేనని వ్యాఖ్యానించారు.పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని బైరెడ్డి కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కంచుకోట జూబ్లీహిల్స్

### ప్రచార పర్వంలో దూకుడు పెంచిన సునీత...

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రత్యర్థుల అంచనాలను తలకిందులు చేస్తూ భారీ మెజార్టీ దిశగా వ్యూహ ప్రతి వ్యూహాలు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడి రాజేసింది. ప్రత్యర్థుల అంచనాలు తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ ఊహ ప్రతి వ్యూహాలకు పదును పెట్టి ముందుకు దూసుకెళ్తుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా గారు, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ సతీమణి అయేషా తో కలిసి



వెంగళరావు నగర్ డివిజన్ లోని వికాస్ పురి కాలనీ, సిద్ధార్థ నగర్, ఏజీ కాలనీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులు అడుగడుగునా మాగంటి సునీతమ్మ పై ఆధరాభిమానాలు చూపిస్తూ విజయం ఎప్పుడో నిర్ణయించబడిందని, మెజార్టీ ఏ మిగిలిందని తెలిపారు. భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. మీ ఆకాంక్షల మేరకు అభివృద్ధి పథంలో మీ వెనక నడవడానికి సిద్ధంగా ఉన్నామని భరోసానందించారు. అనంతరం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావులు కృష్ణ కాంత్ పార్క్ సమీపంలో జెండా ఊపి మహిళా బైక్ ర్యాలీ ప్రారంభించారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ప్రతినెల రూ.2500 , కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రూ 1 లక్ష చెక్కుతోపాటు ఒక తులం బంగారం ఇస్తామన్న హామీ, చదువుకునే యువతులకు స్కూటీలు ఇస్తామన్న మరో హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ముఖ్యంగా మహిళలను ఇబ్బందుల గురిచేస్తున్న నేపథ్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఇస్కాన్ రాధాగోవింద మందిరంలో గోవర్ధన పూజ వైభవంగా



**కరీంనగర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇస్కాన్ శ్రీ రాధాగోవింద మందిరంలో గోవర్ధన పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమాన్ నరహరి ప్రభు నేతృత్వంలో అశేష భక్తుల కరతాళధ్వనుల నడుమ గోమాత పూజ, గోవర్ధన పూజలు వైభవంగా జరిగాయి. భాగవత సప్తాహంలో ఏడవ, చివరి రోజుగా భాగవత సారాన్ని భక్తులకు పరిచయం చేస్తూ, భక్తి మార్గం సంసార బాధలకు ఉపశమనం కలిగిస్తుందని, జగన్నాథుడిని శరణు గోరిన వారికి ముక్తి లభిస్తుందని నరహరి ప్రభు హితబోధ చేశారు. హరే కృష్ణ మహామంత్రం సకల సమస్యలకు పరిష్కారమని, ఆ మంత్రాన్ని నిరంతరం జపించాలన్నారు. గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కృష్ణుడు స్వతంత్రంగా గోవులను మేపడం ప్రారంభించిన దినంగా, గోవర్ధన గిరిని ఒక వెలుతో పైకి ఎత్తి గోకులాన్ని కాపాడిన ఘట్టాన్ని గుర్తుచేస్తూ గోకులవాసులు జరుపుకున్న గోవర్ధన పూజను నేడు మనం నిర్వహిస్తున్నామని వివరించారు. కామధేనువుగా హెూమాలను పూజించడం మన సత్సాంప్రదాయమని పేర్కొన్నారు. భాగవత సప్తాహ నిర్వహణలో సహకరించిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు. అనంతరం బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడి సమక్షంలో 108 ప్రసాదాలను సమర్పించి గోవర్ధన పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎల్. రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రేమానంద ప్రభు తదితరులు పాల్గొన్నారు. 300కు పైగా భక్తులు, ఇస్కాన్ మందిర నిర్వాహకులు పాల్గొని అనంతరం మహా ప్రసాద వితరణలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం బోరబండ విద్యానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఓటర్లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి పథంలో నడుస్తుందని, హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ విజయ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శిశు విక్రయాలు జరగకుండా అవేర్నెస్ కల్పిస్తున్న మండల సిపిడిఓ అధికారి

**చండూర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చండూరు మండలంలోని కోటయ్య గూడెం గ్రామంలో శిశువిక్రయాలు జరగకుండా చూడడానికి ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి, గృహ సందర్శన ద్వారా వారికి మోటివేషన్ చేయడం జరిగింది. అక్రమ దత్తత గురించి వివరించడం జరిగింది. వాటి వల్ల జరిగే కఠిన చర్యల గురించి మాట్లాడడం జరిగింది. ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే చట్ట ప్రకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓలావణ్య కుమారి సూపర్వైజర్ యాదమ్మ అంగన్వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు అవకతవకలపై క్రిమినల్ కేసులు



**మంచిర్యాల, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శశిధర్ రాజు హెచ్చరించారు. 2024 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని డిసిఎంఎస్ కేంద్రంలో జరిగిన అవకతవకలపై, రామారావుపేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, వ్యవసాయ శాఖ అధికారులు, 8 మంది రైతులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్‌లపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో తప్పుడు సమాచారం నమోదు చేసి 740 ఎకరాల్లో 6,322.6 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చూపించి 1.39 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 1.90 లక్షల రవాణా ఖర్చుల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేసినట్లు వెల్లడించారు. జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నంబర్ 207/25 కింద 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో ఓ.ఎస్.డి. శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



**హుజురాబాద్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అకాల వర్షానికి నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ఏ స్థితిలో ఉన్నా వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. జూపాక గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. వడ్ల కుప్పలు కొట్టుకుపోయినా, కొనుగోలు కేంద్రాలకు అధికారులు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాలూ, తరుగు, తేమ పేరిట రైతులను వేధించకుండా, తక్షణమే పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలపై ఎమ్మార్వో ఉక్కుపాదం



**బాచుపల్లి, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాచుపల్లి ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన వాణి రెడ్డి, మొదటి రోజే రాజీవ్ గాంధీ నగర్ (సర్వే నంబర్లు 290, 292) మరియు నిజాంపేట్ (సర్వే నంబర్ 191) ప్రాంతాల్లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని కూల్చివేతలు చేపట్టారు. ఈ దృఢత్వానికి రెవెన్యూ సిబ్బందికి ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా చర్యలు కొనసాగించాలని కోరారు.

## పెద్దపల్లి అభివృద్ధికి రూ.62.23 కోట్లు కేటాయింపు పట్ల పార్టీ శ్రేణులు హర్షం




**పెద్దపల్లి, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 732 ద్వారా రూ.62 కోట్ల 23 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (UIDF) ద్వారా వచ్చిన ఈ నిధులతో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పెద్దపల్లి పట్టణం, విజయరమణ రావు అధికారంలోకి వచ్చిన తర్వాత సుందరంగా మారుతోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పట్టణ అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలతో కార్యాచరణ అమలు చేస్తున్నారని వివరించారు. విజయరమణ రావు మాటల మనిషి కాదని, చేతల మనిషిగా ప్రజల నమ్మకాన్ని పొందారని నాయకులు ప్రశంసించారు. అడిగిన వెంటనే నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నష్టంపై సమీక్ష

### తక్షణ చర్యలకు కలెక్టర్ ఆదేశాలు




**కరీంనగర్, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లాలో వర్షాల వల్ల కలిగిన పంట, ఆస్తి నష్టం, తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష నిర్వహించారు. వర్షాల కారణంగా 8 పశువులు మరణించాయని, ఆయా యజమానులకు వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, తక్షణమే పరిహారం అందించాలని సూచించారు. జిల్లాలో సుమారు 2036 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం ఉందని, రైతు వారీగా వివరాలు సేకరించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూసి, ధాన్యం తడవకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షం తగ్గిన వెంటనే పత్తి కొనుగోలు తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ కార్యదర్శులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కల్వర్టుపై వాహనాలు, మనుషులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చెరువులు, కుంటల నీటిమట్టాన్ని పర్యవేక్షిస్తూ, నగరంలో నీరు నిలిచిన చోట దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధుల ప్రబలే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయ వరద నష్టాన్ని పరిశీలించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట, అక్టోబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మోంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు దెబ్బతిన్న శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి పరిశీలించారు. కొండచరియలు, రిటర్నింగ్ వాల్, బండలు కుంగిన ప్రాంతాలను పరిశీలించి, నష్ట వివరాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు తెలియజేశారు. నష్టానికి శాశ్వత పరిష్కారం కోసం దేవాదాయ, పర్యాటక శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో సంబంధిత మంత్రులతో ప్రత్యేక సమీక్ష జరగనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పవన్, ఈఓ శ్రీనివాస్ రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.